


Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 318 | శనివారం 06 జూన్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi



తృణమూల్ అధినేత్రికి

## మరో షాక్

- పార్లమెంట్ ఎంపిల్లోనూ తిరుగుబాటు
- అభిషేక్ బెనర్జీ నాయకత్వాన్ని వ్యతిరేస్తున్న మెజార్టీ ఎంపిలు

2



## దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

- ఆత్మనిర్బర్ భారత్', దేశ దృఢ సంకల్పాన్ని విమర్శిస్తుంటారు
- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు

2



## యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

- ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ
- రెపోరేటును యధాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

2



జార్ఖండ్‌లో కాంగ్రెస్‌కు

## జెఎంఎం ఝలక్

- రెండు రాజ్యసభ సీట్లకు అభ్యర్థుల ప్రకటన

2

మంత్రులకు శాఖల కేటాయింపు

## నా చేతుల్లో లేదు

- సీఎం డీకే శివకుమార్
- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు
- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి
- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి
- ఇది అధిష్టానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్
- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి

2



# సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం

- ఏటా 197 లక్షల మెట్రిక్ టన్నుల సీ-ఫుడ్ ఉత్పత్తి
- బ్లూ ఎకానమీ పెరిగితే దేశ ప్రగతికి దోహదపడుతుంది
- సముద్ర ఉత్పత్తులకు కేంద్రం సహకారం ఉండాలి
- నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్ వర్క్‌షాపులో సీఎం చంద్రబాబు




విశాఖపట్టణం- సూర్య వాస్తవం

భారతదేశంలో సీ-ఫుడ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రతి ఏటా 197 లక్షల మెట్రిక్ టన్నుల సీ-ఫుడ్ ఏపీ నుంచి ఉత్పత్తి అవుతోందని పేర్కొన్నారు. ఏపీలో బ్లూ ఎకానమి పెరిగితే దేశ ప్రగతికి దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. విశాఖలో సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభ మైంది. సీఎం చంద్రబాబు నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. రాష్ట్రంలో అంతరా తీయ ప్రమాణాలతో ఆక్వా ఉత్పత్తుల నాణ్యతను పెంచుతామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. దేశంలోని మత్స్యసంపదలో 28 శాతం ఏపీ నుంచే వస్తోందని చెప్పారు. విశాఖపట్నంలో 'నేషనల్ సీఫుడ్ ఎక్స్‌పోర్ట్స్'పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. సముద్ర ఉత్పత్తుల ఎగుమతులను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పదేళ్లలో 5 శాతం నుంచి 70 శాతం పెరుగుదల కనిపించింది. తక్కువ వ్యవధిలో ఎక్కువ

- మిగతా 2లో..



## బే సిటీగా విశాఖ

- కైలాసగిరి నుండి భోగాపురం వరకు అభివృద్ధి
- విఇఆర్ సమీక్షలో సీఎం చంద్రబాబు

గ్రేటర్ విశాఖ - సూర్య వాస్తవం

విశాఖ పట్నంను బే సిటీ(తీర ప్రాంత నగరం)గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులకు సూచించారు. విశాఖ పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో విశాఖ ఎకనమిక్ రీజియన్ (విఇఆర్)పై తొమ్మిది జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష

- మిగతా 2లో..

## కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌కు నేడు శంకుస్థాపన

- రైతుల అవసరాలకు అనుగుణంగా 239 ఎకరాల్లో అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

హైదరాబాద్- సూర్య వాస్తవం



రంగారెడ్డి జిల్లా కోహెడలో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పండ్ల మార్కెట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం 5 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల

- మిగతా 2లో..

# కేసీఆర్ 'మేకవన్నె పులి'..

- పాలమూరు ప్రజలను నిలువునా ముంచారు: సీఎం రేవంత్ రెడ్డి
- పాలమూరు నుంచి కాశీ వరకు పొర్లుదండాలు పెట్టినా బీఆర్ఎస్ పాపాలు తీరవు
- అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధం.. ఓడిపోతే బహిరంగ క్షమాపణ చెబుతా

హైదరాబాద్- సూర్య వాస్తవం



బీఆర్ఎస్ నేతలు ఎన్ని పాదయాత్రలు చేసినా, పాలమూరు నుంచి కాశీ వరకు పొర్లుదండాలు పెట్టినా గత పదేళ్ల పాలనలో చేసిన పాపాలు తీరవని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను రెండు రోజుల పాటు పరిశీలించిన అనంతరం శుక్రవారం సాయంత్రం జడ్చర్ల మండలం గంగాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గతంలో కరీం నగర్‌లో ఓడిపోతాననే భయంతో పాలమూరుకు వచ్చిన కేసీఆర్‌ను జిల్లా ప్రజలు ఎంపీగా గెలిపించారని గుర్తు చేశారు. అయితే ఐదేళ్ల ఎంపీ పదవీకాలంలో కనీసం ఐదుసార్లు కూడా జిల్లాకు రాలేదని విమ ర్శించారు. కేసీఆర్ ఒక "మేకవన్నె పులి" అని తెలియక ప్రజలు రెండుసార్లు అధికారాన్ని అప్పగించారని అన్నారు. కేసీఆర్, ఆయన కుమారుడు, మనవడు మాత్రమే రాజ్యాలు ఏలాలా? సామాన్య ప్రజలు, వృత్తి పనులు చేసుకునే వారు ఎప్పటికీ

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# కేసీఆర్ 'మేకవన్నె పులి'..

(మొదటి పేజీ తరువాయి)

అదే స్థితిలో ఉండిపోవాలా అని ప్రశ్నించారు.

**పాలమూరు ప్రాజెక్టులకు భారీ నిధులు**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించిన సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఖర్చు చేసిన రూ.22 వేల కోట్లలో రూ.8 వేల కోట్లు ఒక్క పాలమూరు జిల్లా ప్రాజెక్టులకే కేటాయించామని తెలిపారు. జిల్లాలో మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీతో పాటు 200 ఎకరాల్లో విద్యా సంస్థల సముదాయాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**కేసీఆర్‌కు బహిరంగ సవాల్**

బీఆర్ఎస్ పదేళ్ల పాలన, కాంగ్రెస్ ప్రభుత్వ 30 నెలల పాలనపై అసెంబ్లీ వేదికగా చర్చకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఆ చర్చలో తాను ఓడిపోతే బహిరంగంగా క్షమాపణ చెబుతానని ప్రకటించారు.

తమ 30 నెలల పాలన గురించి "చెబితే రామాయణం.. రాస్తే భారతం" అవుతుందని వ్యాఖ్యానించారు.

**డబుల్ బెడ్రూమ్ వర్సెస్ ఇందిరమ్మ ఇళ్లు**

బీఆర్ఎస్ నాయకులు తాము నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్లు అడగాలని, తాను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతానని స్పష్టం చేశారు. పాలమూరు జిల్లాలో ఇకపై బీఆర్ఎస్ జెండా ఎగరనివ్వబోమని, భవిష్యత్తులో ఆ పార్టీ తరఫున ఒక్క అభ్యర్థిని కూడా గెలవనివ్వబోమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## కోహెడలో అంతర్జాతీయ పండ్ల మార్కెట్‌కు
# నేడు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

నాగేశ్వరరావు తెలిపారు. సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి, రాష్ట్ర రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అత్యాధునిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ మార్కెట్ కోసం 239 ఎకరాల భూమిని అందించిన రైతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ మార్కెట్ ద్వారా పండ్ల ఉత్పత్తిదారులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు, నిల్వ సదుపాయాలు, ఎగుమతి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

**కేంద్ర నిర్ణయాలతో రైతులకు నష్టం**

అంతర్జాతీయ పరిస్థితులు, కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా వ్యవసాయ రంగం కొన్ని సవాళ్లను ఎదుర్కొంటోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఎరువుల కొరత ఏర్పడిందని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పత్తి, పామాయిల్ దిగుమతి సుంకాలను తగ్గించడం వల్ల దేశీయ రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని విమర్శించారు. విదేశాల నుంచి తక్కువ ధరలకు పత్తి, పామాయిల్ దిగుమతులు పెరగడంతో స్థానిక రైతులు నష్టపోతున్నారని చెప్పారు.

**రైతుల ఖాతాల్లో రూ. లక్ష కోట్లు**

డీజిల్ సరఫరాలో తలెత్తిన సమస్యల కారణంగా ధాన్యం కొనుగోళ్లలో కొంత ఇబ్బందులు ఎదురైనప్పటికీ, రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో వివిధ పథకాల కింద రూ. లక్ష కోట్లకు పైగా జమ చేసినట్లు వెల్లడించారు. వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బేసిటీగా విశాఖ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బే సిటీగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. విశాఖలోని కైలాసగిరి నుంచి భోగాపురం వరకూ ఈ బే సిటీ ప్రాజెక్టు అభివృద్ధి జరగాల్సి ఉందన్నారు. ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా కైలాసగిరిని తీర్చిదిద్దుతామన్నారు. విశాఖలో విఇఆర్ మోనటరింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేసుకోవాలని, గ్రేహౌండ్స్‌కు చెందిన 303 ఎకరాల్లో కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పెట్టుబడుల ఆకర్షణకు ఇదే మంచి తరుణమని బీచ్ వాటర్ స్పోర్ట్స్‌తో పాటు వినోదం కలిగించే వివిధ ప్రాజెక్టులను చేపడితేనే పెట్టుబడులు వస్తాయని చెప్పారు. విశాఖ జూ పార్క్‌ను ఆధునీకరించి పర్యాటకులను ఆకర్షించాలని, విశాఖలో ఎర్రమట్టి దిబ్బలు, బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేయాలని, రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి ప్రాజెక్టుతో పాటు పోలవరం ప్రాజెక్టు, పాపికొండలు వంటి పర్యాటక ప్రాంతాలు అదనపు ఆకర్షణగా నిలుస్తాయని పేర్కొన్నారు. నగరాల్లో టూరిజం ప్రాజెక్టుల చుట్టూ పారిశ్రామిక టౌన్‌షిప్‌లు అభివృద్ధి కావాల్సి ఉందన్నారు. కేంద్రంలోని నీతి అయోగ్ సమర్పించిన విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ (విఇఆర్) ప్రాజెక్టు నివేదికను ప్రజల్లో చర్చకు ఉంచాలని, విద్యార్థులు, మేథావుల నుంచి అభిప్రాయాలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, మంత్రులు అచ్చెన్నాయుడు, డోలాశ్రీ బాలా వీరాంజనేయ స్వామి, విశాఖ జిల్లా ఎమ్మెల్యేలు, శ్రీకాకుళం నుంచి తూర్పు గోదావరి వరకూ తొమ్మిది జిల్లాల కలెక్టర్‌లు, విఇఆర్ కన్వీనర్లు, పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ యువరాజ్, రవాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటి కృష్ణబాబు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్, ఐటి శాఖ కార్యదర్శి భాస్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పాల్గొన్నారు.

# యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

**ముంబై– సూర్య వాస్తవం:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ద్రవ్య పరపతి సమీక్షల్లోనూ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను మార్చకుండా ఇలాగే ఉంచింది. అంతర్జా తీయ మార్కెట్లో అస్థిరత, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో దేశీయ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించక పోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమ నార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీ క్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది.

# దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

**- అత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు**

**- సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు**



న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'అత్మనిర్భర్ భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పన్ని విమర్శించడమే వీళ్లు పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించా ల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలజడులు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకా శాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యా నించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు.

## సీ-ఫుడ్ ఉత్పత్తిలో
# ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి వెళ్లాం. ఆక్వా ఉత్పత్తుల ఎగుమతిలో దేశంలో ఏపీదే అగ్రస్థానం. రొయ్యల ఉత్పత్తిలో 66 శాతం, సీఫుడ్ ఆదాయంలో 38 శాతం మన రాష్ట్రం నుంచే వస్తోంది. రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తులు పెరిగేందుకు కేంద్రం అండగా నిలబడాలి. రొయ్యల ఉత్పత్తి మరింత పెరిగేందుకు ఏపీ అన్నివిధాలా అనుకూలం. విశాఖపట్నం, భీమవరం, కాకినాడ, నెల్లూరు, కృష్ణపట్నం ప్రాంతాలు ఆక్వా ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్నాయి. రైతులు పొలాల్లో తీసిన కుంటలు కూడా సంపద సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి. వారు ఎప్పుడైనా నన్ను కలవొచ్చు.. ఫోన్ చేసి రావొచ్చని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా కాకినాడ పోర్టును ఆధునికీకరణ చేస్తామని కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ ప్రకటించడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర మత్స్యశాఖ ప్రాంతీయ కార్యాలయానికి అవసరమైన స్థలాన్ని 15 రోజుల్లో ఇస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 'భారతదేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో ఏపీ వాటా 28 శాతంగా, రొయ్యల ఉత్పత్తిలో 66 శాతంగా ఉంది. దేశ సముద్రపు ఆహార ఎగుమతుల్లో ఏపీ నుంచే కేంద్రానికి దాదాపు 38 శాతం ఆదాయం వస్తోంది. సంవత్సరానికి రూ.28,000 కోట్లకు పైగా సీ-ఫుడ్ ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందితే భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులూ అభివృద్ధి చెందుతాయి. ఆక్వా రంగంలో ఏపీ ఆవిష్కరణలు చేస్తే భారతదేశ బ్లూ ఎకానమీ నిస్సందేహంగా ముందుకు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా జరిగే సీ-ఫుడ్ బిజినెస్‌లో భారత్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఈ రంగంలో దేశానికి పెద్దఎత్తున అవకాశాలు ఉన్నాయి. బ్లూ ఎకానమీ ద్వారా ఆర్థిక వృద్ధి సాధ్యం. నీరు ఉన్న చోట నాగరికతలు విలసిల్లుతాయి. ఏపీలో గోదావరి, కృష్ణ వంటి జీవనదులు ఉన్నాయి. భవిష్యత్ అంతా బ్లూ ఎకాన మీదే' అని పేర్కొన్నారు. ఈుగా, ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ రంజన్ సింగ్, మంత్రులు అచ్చెన్నాయుడు, డోలా బాల వీరాంజనేయస్వామి, ఎంపీ బీద మస్తాన్ రావు పాల్గొన్నారు.

# తృణమూల్ అధినేత్రికి మరో షాక్

**- పార్లమెంట్ ఎంపిల్లోనూ తిరుగుబాటు**

**- అభిషేక్ బెనర్జీ నాయకత్వాన్ని వ్యతిరేస్తున్న మెజార్టీ ఎంపిలు**

**కోల్‌కతా– సూర్య వాస్తవం:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ కు మరిన్ని కష్టాలు తప్పేలా లేవు. పార్టీ రెబల్ గ్రూప్ ఎమ్మెల్యలతో 23 మంది ఎంపీలు ప్రస్తుతం సంప్రదింపులు సాగిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తాజాగా బాంబు పేల్చాయి. దీంతో రాబోయే రోజుల్లా టీఎంసీ పార్లమెంటరీ విభాగం నిట్టనిలువుగా చీలిపోయే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో ఇప్పటికే రెబల్ ఎమ్మెల్యేలు పట్టు సాధించారు. పార్టీ బహిష్కృత నేత రితబ్రత బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా 57 మంది టీఎంసీలు ఎమ్మెల్యేలు ఇటీవల ఎన్నుకున్నారు. ఆ ఎన్నికను స్పీకర్ రతీంద్ర బోస్ కూడా గుర్తించారు. తిరుగుబాటు ఎమ్మెల్యేలు మమతా బెనర్జీని గౌరవిస్తున్నామని చెబుతూనే, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ నాయకత్వాన్ని మాత్రం ఒప్పుకునేది లేదని కరాఖండిగా చెబుతున్నారు. తాజాగా టీఎంసీ ఎంపీల్లోనూ అసంతృప్తి పెల్లుబుకుతోంది. అభిషేక్ బెనర్జీ పట్ల పలువురు అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంటరీ ప్రత్యేక కూటమిగా ఏర్పాటేందుకు వీరు చర్చలు జరుపుతున్నారని, 12 మందికి పైగా ఎంపీలు ఇందుకు సముఖంగా ఉన్నారని అంటున్నాయి. టీఎంసీ పార్లమెంటరీ ప్రత్యేక కూటమిగా ఏర్పడేందుకు, చీలక తెచ్చేందుకు తగిన సంఖ్యాబలంపై కూడా చర్చ జరుగుతోందని చెబుతున్నారు. టీఎంసీకి లోక్‌సభలో ప్రస్తుతం 29 మంది ఎంపీలు ఉన్నారు.

## మంత్రులకు శాఖల కేటాయింపు
# నా చేతుల్లో లేదు

**-- సీఎం డీకే శివకుమార్**

**- కర్ణాటకలో కొత్త ప్రభుత్వంలో మొదలైన విభేదాలు**

**- మంత్రి పదవికి రాజీనామా చేసిన సీనియర్ నేత రామలింగారెడ్డి**

**- బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి**

**- ఇది అధిష్ఠానం నిర్ణయమని స్పష్టం చేసిన సీఎం డీకే శివకుమార్**

**- రామలింగారెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని వెల్లడి**

బెంగళూరు– సూర్య వాస్తవం

కర్ణాటకలో డీకే శివకుమార్ నేతృత్వంలోని నూతన ప్రభుత్వంలో అప్పుడే అసమ్మతి సెగలు మొదలయ్యాయి. తాను ఆశించిన బెంగళూరు అభివృద్ధి శాఖ దక్కలేదన్న అసంతృప్తితో సీనియర్ మంత్రి ఆర్. రామలింగారెడ్డి తన పదవికి రాజీనామా చేయడం తెలిసిందే. అయితే, శాఖల కేటాయింపు తన చేతుల్లో లేదని, అది పూర్తిగా కాంగ్రెస్ అధిష్ఠానం పరిధిలోని అంశమని ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఇటీవలే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన డీకే శివకుమార్‌కు ఈ పరిణామం తొలి సవాల్‌గా మారింది. ఎనిమిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రామలింగారెడ్డి, తనకు కేటాయించిన జలవనరుల శాఖ పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ శుక్రవారం ఉదయం రాజీనామా చేశారు. గతంలో తనకు బెంగళూరు అభివృద్ధి శాఖను కేటాయిస్తానని డీకే శివకుమార్ హామీ ఇచ్చారని, కానీ ఇప్పుడు ఆ శాఖను కృష్ణ బైరేగౌడకు కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన సీఎం డీకే శివకుమార్, రామలింగారెడ్డికి హామీ ఇచ్చిన మాట వాస్తవమేనని అంగీకరించారు. "నేను నా వంతు ప్రయత్నం చేశాను, కానీ తుది నిర్ణయం అధిష్ఠానం తీసుకుంది. ఆయన నా మిత్రుడు, స్వయంగా వెళ్లి ఆయనతో మాట్లాడతాను" అని శివకుమార్ తెలిపారు. మరోవైపు, రామలింగారెడ్డి తన రాజీనామా లేఖపై బహిరంగంగానే సంతకం చేశారు. తనకు పదేపదే అవమానం జరుగుతోందని, ఆత్మసాక్షికి విరుద్ధంగా పనిచేయలేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, తాను పార్టీలోనే కొనసాగుతానని, కేవలం మంత్రి పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ వివాదంలో కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని ఆయనను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తోందని, ఒకవేళ ఆయన మెత్తబడకపోతే రాజీనామాను ఆమోదించే దిశగా యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు పార్టీ అగ్రనేతలు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు.

## జార్ఖండ్‌లో కాంగ్రెస్‌కు
# జెఎంఎం ఝలక్

**- రెండు రాజ్యసభ సీట్లకు అభ్యర్థుల ప్రకటన**

**రాంచీ– సూర్య వాస్తవం:** జార్ఖండ్‌లోని 'ఇండియా' కూటమిలో తాజాగా విభేదాలు పొడచూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. జార్ఖాండ్ నుంచి రెండు రాజ్యసభ సీట్లకు ఎన్నికల జరగాల్సి ఉండగా, రాష్ట్రంలో జేఎంఎం భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ ఒక సీటును ఆశిస్తోంది. పార్టీ నుంచి పోటీ చేసే రాజ్యసభ అభ్యర్థి పేరును ఇప్పటికే ప్రకటించింది.అయితే రెండు రాజ్యసభ స్థానాల్లోనూ పోటీ చేసేందుకు జేఎంఎం తాజాగా నిర్ణయం తీసుకోవడం ఆసక్తికరంగా మారింది. దీనిపై భాగస్వామ్య పార్టీల మధ్య విభేదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై జేఎంఎం శాసనసభ్యులు, మంత్రులు, ఎంపీలు, సీనియర్ నేతలు శుక్రవారంనాడు సమావేశమయ్యారు. ఖాళీగా ఉన్న రెండు సీట్లలోనూ జేఎంఎం పోటీ చేయాలని సమావేశంలో ఏకాభిప్రాయం కుదరినట్టు సమావేశానంతరం రాష్ట్ర మంత్రి యోగేంద్ర మెహతో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే బాధ్యత ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కే అప్పగించినట్టు వివరించారు. ఈ క్రమంలో రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు భాగస్వామ్య పార్టీలతో సోరెన్ సంప్రదింపులు చేపట్టనున్నట్టు తెలుస్తోంది. ఈుగా, కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే జార్ఖాండ్ నుంచి పోటీ చేసే అభ్యర్థితో పాటు ఏడు రాజ్యసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. భాగస్వామ్య పక్షంగా తమకు ఒక సీటును జేఎంఎం కేటాయిస్తుందనే అభిప్రాయంతో కాంగ్రెస్ ఉంది. రెండు సీట్లూ తమకే కావాలని జేఎంఎం పట్టుపడితే దీనిపై రాబోయే రోజుల్లో ఇరుపార్టీల మధ్య ముమ్మరంగా సంప్రదింపులు జరిగే అవకాశాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి. జార్ఖండ్‌లో చాలాకాలంగా జేఎంఎం, కాంగ్రెస్ భాగస్వాములుగా ఉన్నాయి. సోరెన్ నాయకత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో కూడా ఉంది. రెండు రాజ్యసభ సీట్లు ఆశించడం ద్వారా జార్ఖాండ్ రాకీయాల్లో తమ బలం చెక్కుచెదరకూడదని జేఎంఎం భావిస్తుండగా, కూటమి ప్రభుత్వంలో తాము రాజకీయ ప్రాధాన్యం కోల్పోరాదని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది.

# "లక్షకు మూడు లక్షలు" ఆశ చూపి దోపిడీలకు పాల్పడుతున్న ఘరానా ముఠా పట్టివేత

## - ముగ్గురు అంతర్‌జిల్లా నిందితులను అరెస్ట్ చేసిన అనంతపురం IV టౌన్ పోలీసులు...

## - రూ. 1,35,000 నగదు, బైక్, 3 సెల్ ఫోన్లు స్వాధీనం



**అనంతపురం – సూర్య వాస్తవం**

"ఒక లక్ష రూపాయల ఒరిజినల్ కరెన్సీ ఇస్తే.. మూడు లక్షల నకిలీ నోట్లు ఇస్తాం" అని, అలాగే "బ్లాక్ నోట్లను కెమికల్స్ ద్వారా ఒరిజినల్ నోట్లుగా మారుస్తాం" అంటూ అమాయక ప్రజలను నమ్మించి, వారిని నిర్జన ప్రదేశాలకు పిలిపించి దోపిడీలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతర్జిల్లా ముఠాను అనంతపురం IV టౌన్ పోలీసులు అత్యంత చాకచక్యంగా అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను IV టౌన్ ఎస్సై ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

**అరెస్టయిన నిందితుల వివరాలు:**

1) పానుగంటి నాగ శంకర్ ఏ రామకృష్ణ (వయస్సు 23 సం,,లు), త్రిపురాంతకం గ్రామం, ప్రకాశం జిల్లా.

2) గొల్ల వెంకటేష్ ఏ వెంకి యాదవ్ (వయస్సు 28 సం,లు), బ్యాతోలి గ్రామం, సి.బెలగాల మండలం, కర్నూలు జిల్లా.

3) కమ్మరి పరశురాముడు (వయస్సు 24 సం,,లు), సి.బెలగాల గ్రామం ఙ మండలం, కర్నూలు జిల్లా:

నిందితులు ముగ్గురూ ముఠాగా ఏర్పడి, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఒక లక్షకు మూడు లక్షల నకిలీ నోట్లు ఇస్తామని ఆశ చూపడమే కాకుండా, బ్లాక్ పేపర్లను కెమికల్స్ సహాయంతో ఒరిజినల్ నోట్లుగా మారుస్తామని నమ్మించేవారు. వీరి మాటలు నమ్మి భారీ మొత్తంలో నగదుతో వచ్చే బాధితులను ముందే ప్లాన్ చేసుకున్న నిర్జన ప్రదేశాలకు పిలిపించుకునేవారు. బాధితులు అక్కడికి రాగానే, నిందితులు తమ సహచరులతో కలిసి కత్తులతో బెదిరించి, కళ్ళల్లో కారంపొడి చల్లి వారి వద్ద ఉన్న అసలు నగదును దోచుకొని పరారయ్యేవారు. దర్యాప్తులో భాగంగా నాల్గవ పట్టణ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నిఘా ఉంచగా.. అనంతపురం తపోవనం సమీపంలోని సర్వీస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, వారు చేసిన నేరాలను అంగీకరించారు. నిందితులు కేవలం అనంతపురంలోనే కాకుండా నంద్యాల, కర్నూలు పరిసర ప్రాంతాలలో కూడా ఇలాంటి అనేక దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడించారు.

**పోలీసుల హెచ్చరిక**

ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే మోసపూరిత ప్రకటనలను, నకిలీ నోట్ల మార్పిడి ముఠాల మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఎవరైనా ఇలాంటి ఆశలు చూపితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా డైల్ 112 / 100 కు గానీ సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.






# అధ్వానం గుత్తి ఆర్టీసీ బస్టాండ్..!

గుత్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో కనీస మౌలిక వసతులు కరవై ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అపరిశుభ్రత, తాగునీటి కొరత, మూసివేసిన మరుగుదొడ్లు, మరియు శిథిలావస్థకు చేరిన ప్లాట్‌ఫారాల కారణంగా పరిస్థితి అధ్వానంగా మారింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బస్సుల కోసం వేచివున్న ప్రయాణికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారు.బస్టాండ్‌లో మరుగుదొడ్ల నిర్వహణ అంతంతమాత్రంగానే వుంది.బస్టాండ్‌ల ఆధునికీకరణ మాట అటుంచితే ఇప్పటికైనా జిల్లా అధికారులు మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు

- కూలడానికి సిద్ధంగా ఉన్న గుత్తిబస్టాండ్
- గతంలో పై కప్పు పెచ్చులూడి ఇద్దరు తీవ్ర గాయాలు
- దుర్గంధం తో నిండిన బస్టాండ్ అవరణం
- ఎటు చూసినా ఉచ్చల మడుగు
- నిద్రమత్తులో ఆర్టీసీ, మున్సిపల్ శానిటేషన్ అధికారులు

**అనంతపురం సూర్య వాస్తవం – ప్రత్యేక కథనం**

మూడు సంవత్సరాల కిందట గుత్తి బస్టాండ్ పై కప్పు పెచ్చులూడి ఇద్దరు తీవ్రంగా గాయ పడ్డారు. అప్పుడు కేవలం ఒక చోట కూలింది. ఇప్పుడు పరిస్థితి మరీ అద్వాన్నంగా ఉంది. అసలే వేసవి కాలం ఆరుబయట నిలుచుందామంటే నిప్పులు కక్కే ఎండ. బస్టాండ్ ఆవరణము అంతా విపరీతమైన దుర్గంధం. ఎక్కడ చూసిన ఉచ్చుల మడుగు. కాలుదీసి కాలు పెట్టడానికి భరతనాట్యం చేయాల్సిందే. దీనికి తోడు విపరీత మైన రద్దీ. ఉచిత బస్సు పథకం ఆంధ్ర కన్నా ముందు




తెలంగాణ కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల్లో ఉంది. కానీ అక్కడ ఇక్కడ స్పష్టమైన తేడా గమనించ వచ్చు. అక్కడ బస్సులు సాధారణంగా ఉంటాయి. కానీ ఇక్కడ బస్సులు మధ్యాహ్నం తప్ప మిగతా సమయాల్లో సీటు దొరికితే అదృష్టం. ఇక బస్టాండ్ లో వేచి ఉండమంటే పై కప్పు ఎప్పుడు కూలుతుందో అని భయం భయం తో ఉండాల్సిన పరిస్థితి. మొన్న పై కప్పు సీలింగ్ కంకర నీళ్ల తాగే చలివేంద్రం పై పడితే నీటి బాన ముక్కల యింది. అదృష్టవశాత్తు అక్కడ ప్రయాణికులు లేక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇక గుంతకల్లు వెళ్లే ప్లాట్ ఫార్మ్ పైన లింటల్ కూలి సంవత్సరాల వుతుంది. మరుగుదొడ్లు మరి దుర్భరంగా ఉన్నాయి. ముక్కు మూసుకొని పనికానిచ్చే బదులు ఎక్కడో ఒక మూలకు కళ్ళుమూసుకుని పనికానిస్తే సరిపోతుందని ప్రయా ణికులు భావిస్తున్నారు. ఇక బస్టాండులో ఉన్న హోటల్స్ శుచి శుభ్రత లేకుండా ఉంటుంది. ధరల నియంత్రణ లేనే లేదు. బయట హోటల్స్ ఎప్పుడు దుమ్ము కొట్టుకు ఉంటున్నాయి. మున్సిపల్ శాని టేషన్ అధికారులు కళ్ళు మూసు కున్నారు. దుర్గంధం వెదజల్లు తున్న ప్రాంతంలో కనీసం ఒక మరుగుదొడ్డి కూడా లేకుండా ఉంది. ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉంది. పక్క నున్న తాడిపత్రి చూసైనా ప్లాస్టిక్ సున్నా స్థాయికి తీసుకెళ్లే పరిస్థితి లేదు. అసలే ఇరుకైన రోడ్డులో అడ్డంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు కట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అని లేకుండా



డిమాండ్ లేని వాళ్ళ ముఖాలను ఫ్లెక్సీల్లో చూసుకుని తరించాలి. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు సత్వరమే సీలింగ్ పనులు శాశ్వత ప్రాతిపదికన చేపడితే ప్రజల ప్రాణాలు నిలుస్తాయి. అలాగే మున్సి పల్ అధికారులు ఫ్లెక్సీలు నిషేధిస్తే మంచిది. సత్వరమే మరుగుదొడ్ల నిర్వహణ చేపట్టి ఆదర్శ పట్టణంగా గుత్తి ని తీర్చిదిద్దాల్సిన భాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా ముచ్చుకోట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి శ్రీ బాయినేని నాగేంద్ర ప్రసాద్, పౌర స్పందన అధ్యక్షులు ప్రొ వెంకట శివారెడ్డి కోరారు.

# ఇదేనా కొత్త పరిపాలన మోడల్.?



- జిపిడి సమాధానం రాకపోయినా పర్వాలేదు... రిక్రూట్‌మెంట్ మాత్రం ఆగకూడదు!
- పాత రిక్రూట్‌మెంట్ గాయాలు మానకముందే కొత్త నియామకాల ఆపరేషన్..!
- అదే టీమ్‌కు మళ్లీ స్టీరింగ్ అప్పగించిన డిసిహెచ్ఎస్"
- జీపిడీ క్లారిఫికేషన్ కోసం ఎదురుచూపులు..
- కానీ రిక్రూట్‌మెంట్ రైలు మాత్రం ఫుల్ స్పీడ్‌లో!
- "ఆరోపణలు ఎదుర్కొన్న వారికే మరోసారి బాధ్యతలు..
- 'విచారణ కంటే విశ్వాసమే ముఖ్యం' అంటున్న డి సీహెచ్ఎస్?"
- జిపిడి సమాధానం రాకముందే రిక్రూట్‌మెంట్ రెడీ..
- 'ముందు పోస్టులు.. తర్వాత రూల్స్' అనే కొత్త పరిపాలనా సూత్రమా?"
- పాత ఫిర్యాదులు ఫైళ్లలోనే.. కొత్త రిక్రూట్‌మెంట్‌లు ఫీల్డ్‌లోనే..!
- డిసిహెచ్ఎస్ కార్యాలయంలో ఇదేనా పారదర్శకత?"
- తప్పులు సవరించడమా..? లేక తప్పులు చేసిన వారికే మళ్లీ బాధ్యతలా..?
- డిసిహెచ్ఎస్ కార్యాలయంలో కొత్త చర్చ!"

**ఆరోపణలు పెరిగినా బాధ్యతలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు... ఏ ఓ కోర్ టీమ్‌పై డి ఎస్ హెచ్ కమిషనర్ అచంచల విశ్వాసం వెనుక అసలు రహస్యం ఏమిటో అని నిరుద్యోగ వర్గాలు చర్చించుకుంటున్నాయి.**

**అనంతపురం టౌన్ / – సూర్య వాస్తవం :**

రోస్టర్‌పై క్లారిటీ రావాలా? లేక ముందు రిక్రూట్ మెంట్ జరగాలా? అనే ప్రశ్నకు కొత్త నిర్వచనం ఇచ్చే ప్రయత్నం జరుగుతోందా అనే చర్చ జిల్లా ఆరోగ్య శాఖ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

గత నియామకాలపై వచ్చిన అభ్యంతరాలు, రోస్టర్ అమలుపై తలెత్తిన సందేహాలు, Fూణ క్లారిఫికేషన్ కోసం పంపిన లేఖలు ఇంకా ఫైళ్లలోనే విశ్రాంతి తీసుకుంటుండగా, కొత్త రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మాత్రం పరుగులు తీస్తోందని నిరుద్యోగులు వ్యంగ్యంగా వ్యాఖ్యానిస్తున్నారు."ముందు క్లారిఫికేషన్... తర్వాత రిక్రూట్‌మెంట్" అనే సాధారణ పరిపాలనా సూత్రాన్ని పక్కనబెట్టి, "ముందు రిక్రూట్‌మెంట్... తర్వాత క్లారిఫికేషన్ వచ్చినా చూసుకుందాం" అనే కొత్త విధానం అమలులో ఉందా అని వారు ప్రశ్నిస్తున్నారు. ఇంకా ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, గత నియామకాలు, పోస్టింగ్‌లు, కరుణ నియామకాలపై ప్రశ్నలు ఎదుర్కొన్న అధికారులే మళ్లీ కీలక బాధ్యతల్లో కనిపిస్తున్నారనే ప్రచారం శాఖలో చర్చనీయాంశంగా మారింది.



PROCEEDINGS OF THE DISTRICT CO-ORDINATOR OF HOSPITAL SERVICES, ANANTHAPURAMU
Present:Dr. G.David Silvan Raju, MBBS,DCH.,
Proc.Rc.No.419/E1/DCHS/ATP/2026, Dated.04.06.2026

Sub:- DSH - DCHS - Ananthapuramu - DSH - Filling up of CASS and CASGE posts in DSH hospitals in the Ananthapuramu dist., on contract basis- Deputation of Officers/Staff -Orders - Issued.

Ref:- 1. D.O LETTER NO.DSH 12/41/2026-MEDICAL, DATED : 03.06.2026 of the Director DSH, Tadepalli.
2. Oral instructions of the Collector and District Magistrate, Ananthapuramu.

*****

In view of the references cited above Filling up of CASS and CASGE posts in DSH hospitals of erstwhile Ananthapuramu dist., on contract basis along with the on going recruitment. The following staff who are available in Head Quarters shall involve in the allotted work with immediate effect.

| S.No. | Task | Name of the Officer/Staff & Designation |
|---|---|---|
| 1 | File processing to DSC | 1.Smt.P. Padmavathi, Senior Assistant, O/o DCHS, Ananthapuramu 2.Sri.V. Karthik, Senior Assistant, O/o DCHS, Ananthapuramu 3.Sri. G. Hanumanthu, AFO, O/o DCHS, Ananthapuramu. |
| 2 | Supporting Team | 1.Sri.G. Uday Bhaskar, AO, AH Dharmavaram 2.Sri.S. Jagadeesh Naik, AO, AH Kadiri 3.Sri.T. Sampath Kumar, AO, AH Guntakal 4.Sri. P.V. Parthasaradhy, Office Superintendent AH-Tadipatri 5.Sri. TGR Sunil Kumar, AH Rayadurg 6.Sri. B. Doraswamy Naik, Office Superintendent AH-Madakasira 7.Sri.K. Nagarjuna, Senior Assistant, AH Dharmavaram 8.Sri. K. Charan Sai Ram Prasad, Senior Assistant, AH Rayadurg 9.Sri.A. Yerriswamy, SA, AH Guntakal 10. Sri. G. Dinesh, GDA AH Dharmavaram(Presently working at O/o DCHS, Satya Sai Dist) |

The concerned Medical Superintendents of Area Hospitals (erstwhile Ananthapuram Dist) are instructed to relieve the above said staff with instructions to report before the DCHS, Ananthapuramu by 10:30 AM of 08.06.2026 without fail.
Note: - The above supporting staff is instructed to cooperate in the Recruitment process without deviation of their regular duties of their institutions under the supervision of DCHS and AFO O/o DCHS Ananthapuramu.

District Coordinator of Hospital Services
Ananthapuramu

Scanned with OKEN Scanner

# ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా

## - పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల –సూర్య వాస్తవం:** పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలను కలిసి, వారి సమస్యల వినతులను బీటెక్ రవి స్వయంగా స్వీకరిస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ వినతులను ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, ఆయా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్లో మాట్లాడి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాను. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ... ?మాపై మీరు ఉంచిన అచంచలమైన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా శ్రేయస్సే ప్రథమ ప్రాధాన్యతగా పని చేస్తాం. ప్రజా దర్బార్‌కు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని, మీ సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని మనఃపూర్వకంభరోసా ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తిథి పంచమి పురస్కరించుకొని అంకాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**సింహాద్రిపురం –సూర్య వాస్తవం :** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరులో ప్రసిద్ధి చెందిన అంకాలమ్మ ఆలయం శుక్రవారం తిది పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా అమ్మవారికి ఉదయాస్తమాన విశేష పూజల అనంతరం అమ్మవారు భక్తులకు ప్రత్యేక అలంకారంలో దర్శనమివ్వగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ అర్చకులు భక్తులకు అర్చనలు నిర్వ హించి తీర్థ ప్రసాదాలు మహిళలకు గాజులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షించే ప్రక్రియకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

## - పర్యావరణ దినోత్సవ సందర్భంగా ప్రముఖులు



**సింహాద్రిపురం –సూర్య వాస్తవం :** పర్యావరణాన్ని పరిరక్షించే చర్యలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖులు పేర్కొన్నారు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని సింహాద్రిపురం కేజీబీవీ స్కూల్ నందు అనంత అరణ్య" ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటే చర్యలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి రామక్రిష్ణ మిషన్ ప్రతినిధిగా శివ మోహన్ రెడ్డి మరియు మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో, కస్తూరిబా స్కూల్ ప్రిన్సిపల్ గురుదేవి తదితరులు హాజరై పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం ప్రకృతిని కాపాడే చర్యలకు ప్రోత్సాహం అందించే విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది మరియు వేతనదారులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## - డిప్యూటీ త హాశీల్దార్



**గుత్తి –సూర్య వాస్తవం :** గుత్తి మండలం కొత్తపేట గ్రామా సమీపంలో శు క్రవారం అంతర్జాతీ య ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉదయ్ ఎన్విరాన్మెంట ల్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆ ధ్వర్యంలో మొక్కలు నాటే కార్య క్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంకు డిప్యూటీ తహశీల్దార్ సూర్య నారా యణ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్క లు నాటి,పర్యావరణాన్ని రక్షించాల న్నారు. రూరల్ డెవలప్మెంట్ అధ్య క్షుడు నరసింహులు,మరియు ఎం పీటీసీ నారాయణస్వామి తదిత రులు పాల్గొన్నారు.

# " కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన అట్టర్ ఫ్లాప్ "

## బాకే హాబిబుల్లా వైస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ అనంతపురం జిల్లా అధ్యక్షులు



**అనంతపురం – సూర్య వాస్తవం :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గత రెండేళ్ల పాలనలో ఎన్నికల్లో వారు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు బాకే హబీబుల్లా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు "ప్రజా గళం" ఉమ్మడి మేనిఫెస్టో హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి, వారికీ ప్రతి సంవత్సరం విడుదల చేస్తామన్న జాబ్ క్యాలెండర్ ఊసే లేకుండా పోయిందని మండిపడ్డారు. బీ సీ లకు 50 సంవత్సరాల కే పెన్షన్ ఇస్తామన్నారు ఇవ్వాలేదు అదేవిధంగా 19 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు ఇస్తామన్న రూ.1,500 ఆర్థిక సాయం, మరియు "కలలకు రెక్కలు" పథకం ద్వారా రుణాలు ఇస్తామన్నారు, ఇక పండుగ కానుకలు, పెండ్లి కానుకల అమలును పూర్తిగా పక్కన పెట్టేశారు. మరియు కాపు సంక్షేమం కోసం వేల కోట్లు కేటాయిస్తామన్న హామీ నెరవేరలేదు. ముస్లిం మహిళలకు పెండ్లి కానుక, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు, నూర్ బాషా కార్పొరేషన్‌కు రూ.100 కోట్ల కేటాయింపు వంటి వాగ్దానాలు కాగితాలకే పరిమితమయ్యాయి. అదే విధంగా అన్నదాతలకు, కార్మిక వర్గాలకు ఇచ్చిన అనేక కీలక హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మరియు ?వైద్య, ఆరోగ్య రంగంలో రూ.25 లక్షల ఆరోగ్య బీమా, డిజిటల్ హెల్త్ కార్డుల పంపిణీ హామీలు ఎటుపోయాయని ఆయన ప్రశ్నించారు. కరువుకు నిలయమైన రాయలసీమ అభివృద్ధి కి అనేక హామీలు వాటిలో ముఖ్యంగా రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు, "మిషన్ రాయలసీమ" అమలు దిశగా ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యమని ఆయన ఆరోపించారు. జనసేన పార్టీ ప్రతిపాదించిన 'షణ్ముఖ వ్యూహం' హామీ కేవలం పుస్తకాలకే పరిమితమయ్యాయని బాకే హబీబుల్లా విమర్శించారు. మోసపూరిత మరియు అములు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇప్పటికైనా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో ముందస్తుగా దోమల నివారణ చర్యలు

## -సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



**పులివెందుల –సూర్య వాస్తవం :** మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా శుక్రవారం పులివెందుల పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం–1 లో ముందస్తు ఆరోగ్య సంరక్షణ చర్యలు చేపట్టారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్. అరిపుల్లా ఆదేశాల మేరకు వసతి గృహలలో దోమల నివారణకు 'ఆల్ఫా సైపర్‌మెత్రిన్' (ఏసీమ్) రసాయనాన్ని పిచికారీ చేయించినట్లు సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకర వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే రసాయనాల పిచికారీతో పాటు పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు.

**ఆల్ఫా సైపర్‌మెత్రిన్ (ఏసీమ్) పనితీరు:**
తక్షణ నివారణ:లి గోడలపై పిచికారీ చేసిన ఈ రసాయనంపై దోమలు వాలిన వెంటనే చనిపోతాయి.
దీర్ఘకాలిక రక్షణ: ఒకసారి స్ప్రే చేస్తే దీని ప్రభావం గోడలపై కొన్ని వారాల పాటు ఉండి, దోమలు చేరకుండా కాపాడుతుంది.

**పరిసరాల పరిశుభ్రత (హాస్టల్ సిబ్బంది, విద్యార్థుల బాధ్యత):** హాస్టల్ ప్రాంగణంలో, ల్యాట్రిన్లు, డ్రైనేజీల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నిల్వ నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయి. చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించి, డస్ట్‌బిన్‌లకు తప్పనిసరిగా మూతలు పెట్టాలి.

**వ్యక్తిగత పరిశుభ్రత (విద్యార్థుల జాగ్రత్తలు):**
విద్యార్థులు తమ చేతులను, కాళ్లను ఎప్పటికప్పుడు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. ఉతికిన పొడి దుస్తులనే ధరించాలి. పడుకునేటప్పుడు వీలైనంత వరకు దోమతెరలు వాడాలి.

**ముఖ్యమైన గమనిక:**
రసాయనాన్ని పిచికారీ చేసే సమయంలో ఆహార పదార్థాలు, తాగునీరు, దుస్తులపై అది పడకుండా జాగ్రత్త వహించాలని సిద్దయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారి రవీంద్ర, ఆరోగ్య కార్యకర్తలు శేషగిరి నాయక్, చిలకమ్మ, ఆశా కార్యకర్త రామాంజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే మనందరి బాధ్యత

## - పులివెందులను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి
## - పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



**పులివెందుల –సూర్య వాస్తవం :** అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో తదితర అధికారులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, గ్లోబల్ వార్మింగ్ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన విధంగా, స్థానికంగా చిన్న చిన్న పనుల కోసం తిరిగేందుకు ఎలక్ట్రిక్ సైకిళ్లను ఉపయోగించాలని, తద్వారా పర్యావరణానికి మేలు జరగడమే కాకుండా శారీరకంగా ఆరోగ్యంగా ఉండొచ్చని ఆయన తెలిపారు. అంతేకాకుండా డీజిల్ వాడకం తగ్గడం వల్ల విదేశీ మారకద్రవ్యం (డాలర్లు) ఆదా అయ్యి దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తాను పులివెందుల టీడీపీ కార్యాలయం నుంచి న్యాక్ బిల్డింగ్ వద్ద ఉన్న విపశ్యన అంతర్జాతీయ ధ్యాన కేంద్రం వరకు, ఈ కార్యక్రమానికి సైకిల్ పై వచ్చానని, పార్టీ ఆఫీస్ పనుల నిమిత్తం ఇప్పటికే 10 ఎలక్ట్రిక్ సైకిళ్లను ఆర్డర్ చేశామని చెప్పారు. అలాగే, రాబోయే రెండు మూడేళ్లలో పులివెందులను పూర్తిగా ప్లాస్టిక్ రహిత (ప్లాస్టిక్ ఫ్రీ) ప్రాంతంగా మార్చేందుకు అధికారులతో పాటు ప్రజలందరూ సహకరించాలని కోరారు. గత ముఖ్యమంత్రి తన హెలిప్యాడ్ కోసం ఎక్కడికక్కడ పచ్చని చెట్లను నరికేయించారని, కానీ తమ ప్రభుత్వం మొక్కలు పెంచే కార్యక్రమాన్ని బలంగా చేపడుతోందని ఆయన గుర్తు చేశారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూ పులివెందులను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో అధికారులు, మున్సిపల్ కమిషనర్ , తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, అక్కులగారి విజయ్ కుమార్ రెడ్డి, తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చంద్ర వర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి (వెంకీ) పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి,పులివెందుల టీడీపీ మండల అధ్యక్షుడు మార్తల జగన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంది జనరంజక పాలన

## - వెన్నుపోటు అంటున్న వారు గొడ్డలి పోటు గురించి మాట్లాడాలి
## - వైకాపా నేతల వెన్నుపోటు కార్యక్రమాలపై తెదేపా నేత వెంకట్రామిరెడ్డి ముండిపాటు



**పులివెందుల రూరల్ –సూర్య వాస్తవం:** వెన్నుపోటు అంటూ మాట్లాడుతున్న వైకాపా నేతలు గొడ్డలి పోటు గురించి చర్చించాలని, అపార అనుభవం కలిగిన చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనరంజక పాలన సాగుతోందని పులివెందుల తెదేపా నేత బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం బ్రాహ్మణపల్లి లోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో ప్రజలకు వెన్నుపోటు పొడిచిందంటూ వైకాపా ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలపై ఆయన మండిపడుతూ 11 మంది ఎమ్మెల్యేలతో ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కని వైకాపా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి అరాచకాలను మరుగునపడేందుకు కూటమి ప్రభుత్వం మీద వెన్నుపోటు నినాదాన్ని తప్పుపడుతూ 2014 19 మధ్య తెదేపా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్మించిన ప్రజావేదికను 2019లో అధికారంలోకి వచ్చిన వెంటనే కూల్చివేయడంతోనే వైకాపా పార్టీ పతనం ప్రారంభమైందని, మీరు చేపడుతున్న చర్యలు అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని, సామాజిక పెన్షన్లను 4000 రూపాయలను, రైతు భరోసాను 20 వేలకు, పులివెందుల ఏరియాలో రైతులకు అధిక మొత్తంలో డిప్పు పరికరాలు అందించడం, ఎర్రబల్లి చెరువుకు నీటిని తరలించి రైతాంగాన్ని ఆదుకోవడం వంటి చర్యలతో బీటెక్ రవి ఆధ్వర్యంలో రైతాంగాన్ని ఆదుకున్నామని, 900 కోట్లు రూపాయలను పులివెందుల అభివృద్ధికి వెచ్చించినప్పటికీ అనాలోజిత నిర్ణయాలతో పనులు అస్తవ్యస్తంగా నిలిచిపోయాయని, రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఆంధ్ర రాష్ట్రానికి ఆశాజనకంగా చంద్రబాబు పనిచేసి అభివృద్ధి చేస్తే 2019 నుంచి 24 మధ్యలో అభివృద్ధి అంధకారంలోకి వెళ్లిందని వెన్నుపోటు అంటున్న నేతలకు అమరావతి అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చూపిస్తామని, కడప జిల్లాలో 4వేల కోట్లతో సోలార్ పరిశ్రమ పూర్తిచేసుకుని వినియోగంలోకి వచ్చిందని కావున ప్రజలను మభ్యపెట్టే చర్యలను వైకాపా నేతలు మానుకొని అభివృద్ధిక సహకరించే చర్యలను చేపట్టాలని హితువు పలికారు.

# నలభై ఏళ్లనాటి సమస్యను
# పరిష్కరించిన మంత్రి మండిపల్లి

- రూ.50 లక్షల వ్యయం తో వేసిన తారు రోడ్డు, సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి మండిపల్లి
- గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం
- ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- శాస్కి నిధులతో 12 రహదారులకు టెండర్లు...ఆరు నెలలో పూర్తి అయ్యేలా కృషి
- త్వరలోనే అర్హులైన నూతన నివాస గృహాలు, పెన్షన్ లు మంజూరు..
- .సచివాలయంలో నమోదు చేసుకోవాలనిసూచన
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రికి దుద్యాల గ్రామ టీడీపీ నాయకులు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు.



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దుద్యాల గ్రామంలో పర్యటించారు ఏపీ రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.వీరికి దుద్యాల నాయకులు దేవపట్ల సింగల్ విండో అధ్యక్షులు కోటిరెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి గంగిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సర్ రెడ్డి రాజారెడ్డి ఇతర ముఖ్య నేతలు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఇటీవలే రూ.50 లక్షలతో పెద్ద కోడివాండ్ల పల్లి కు వేసిన సీసీ రోడ్డు,తారు రోడ్డు ను టిడిపి నేతలతో కలిసి మంత్రి మండిపల్లి ప్రారంభించారు.దుద్యాల గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి నేతలు ప్రజలు తీసుకువచ్చారు.ఈ మూడేళ్లలో ప్రతి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామని భరోసా నిచ్చారు మంత్రి మండిపల్లి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ తండ్రి తో పాటు ఇద్దరు ప్రజా ప్రతినిధులు ఈ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉన్నప్పటికీ పెద్ద కోడివాండ్ల పల్లి రోడ్డు సౌకర్యాన్ని కల్పించలేక పొయ్యారన్నారు.ఎన్నికల సమయంలో నేను హామీ ఇచ్చాను...ఈ రోజు హామీ నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు.వేసవి దృష్ట్యా ఏ పల్లెలో కూడా త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ప్రతి గ్రామంలో కూడా సీసీ,త్రాగు,డ్రైనేజీ,ఇతర సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు.త్వరలోనే అర్హులైన వారికి నూతన నివాస గృహాలు తో పాటు పెన్షన్ లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత త్రాగు నీటితో పాటు సాగు నీటిని అందించడమే లాక్ష్యంగా పెట్టుకున్నాం..పనుల కూడా చేపట్టినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు,ఏపీ రాష్ట్ర బిసి,పాల ఎకిరి చైర్మన్ నాగేశ్వర నాయుడు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి,సంబేపల్లి మండల సింగల్ విండో అధ్యక్షులు వంగిమళ్ల శివప్రసాద్ రెడ్డి ,ఆలయ చైర్మన్ సుబ్బరాజు యాదవ్ మాజీ సర్పంచ్ లు శశిధర్ రెడ్డి,ఎద్దుల చిన్నప్ప, కో కన్వీనర్ హరి ప్రసాద్ యాదవ్,కిరణ్ రెడ్డి,వేణుగోపాల్ నాయుడు,ప్రతాప్ రెడ్డి,నురేకరాల రంగా రెడ్డి తదితర టీడీపీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు,అభిమానులు పాల్గొన్నారు



# జిల్లాలో యోగాంధ్ర--2026
# కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

- ఈనెల 07 నుంచి జూన్ 21 వరకు 15 రోజులపాటు ప్రతి ఒక్కరూ యోగాను అనుసరించేలా విస్తృత కార్యక్రమాలు.
- జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 07 నుంచి జూన్ 21 వరకు నిర్వహించనున్న యోగాంధ్ర--2026 కార్యక్రమాలను జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యోగాంధ్ర--2026 కార్యక్రమాల నిర్వహణపై మదనపల్లి సబ్ కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా ఆయుష్ శాఖ అధికారులు, డీఎంహెచ్‌వో, డీసీహెచ్ఎస్, డీఆర్‌డీఏ, డ్వామా, జిల్లా పర్యాటక , ఐసీడీఎస్, జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షా అభియాన్, జిల్లా క్రీడాశాఖ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై జాయింట్ కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు సమగ్ర మార్గ మని తెలిపారు. యోగా ద్వారాశరీరానికి బలం, సమతుల్యత పెరగడంతో పాటు మనస్సు ప్రశాంతంగా మారి ఒత్తిడి తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం--2026 నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం శిక్షణలు, పౌరుల నమోదు, యోగా ప్రదర్శనలు, యోగా పోటీలు, అంతర్జాతీయ యోగా దినోత్సవం ఐదు ప్రధాన కార్యక్రమాలనుచేపడుతోందన్నారు. జూన్ 6, 7 తేదీలలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణలు నిర్వహించడంతో పాటు, జూన్ 8 నుంచి 12 వరకు యోగా శిక్షకులకు శిక్షణలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం జూన్ 9 నుంచి 17 వరకు శిక్షకుల ద్వారా పౌరులకు యోగా శిక్షణలు నిర్వహిస్తారని చెప్పారు. గ్రామ, వార్డు సచివా లయాల ద్వారా విస్తృత స్థాయిలో పౌరుల నమోదు చేపట్టి యోగా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించనున్నట్లు వివరించారు. జూన్ 7 నుంచి 20 వరకు థీమాటిక్ యోగా, టూరిస్ట్ యోగా, టెంపుల్ యోగా కార్యక్రమాలను నిర్వహించను న్నారు. మున్సిపల్ ప్రాంతాల్లో ప్రత్యేక యోగా రోడ్లను గుర్తించి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. యోగాపై అవగాహన పెంపొందించేందుకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఆసనాలు, ప్రాణాయామం, సింక్రొనైజ్డ్ యోగా, క్విజ్, నినాదం, వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి పోటీలు జూన్ 7 నుంచి 9 వరకు, మండల స్థాయిలో జూన్ 10 నుంచి 12 వరకు, జిల్లా స్థాయిలో జూన్ 14 నుంచి 16 వరకు, రాష్ట్ర స్థాయిలో జూన్ 18 నుంచి 20 వరకు నిర్వహించబడతాయని తెలిపారు.

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న అమరావతి వెస్ట్ బైపాస్ వద్ద 25 వేల మంది పాల్గొనే రాష్ట్రస్థాయి ప్రధాన కార్యక్రమంతో పాటు, ప్రతి జిల్లా కేంద్రంలో వెయ్యి మంది పౌరులతో జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో భారీ ఎత్తున ప్రజల భాగస్వామ్యంతో యోగా దినోత్సవాన్ని విజయవంతం



చేయాలని సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతి కోర్‌కు జిల్లా నోడల్ అధికారులు, మండల స్థాయిలో నోడల్ అధికారులను నియమించి, కార్యక్రమాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి యోగాంధ్ర--2026ను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండిపల్లి జ్ఞాపకార్థం ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాయచోటి మాజీ శాసనసభ సభ్యులు కీర్తిశేషులు మండిపల్లి నాగిరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డిలు రామాపురం మండలం బండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పొత్తుకూరుపల్లి గ్రామంలో లిక్రీస్తు శేషులు, రాయచోటి మాజీ శాసనసభ సభ్యులు, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తండ్రి అయిన మండిపల్లి నాగిరెడ్డి జ్ఞాపకార్థం వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన నాగిరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఏర్పాటు చేసిన ఈ మినరల్ వాటర్ ప్లాంట్ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. స్వచ్ఛమైన తాగునీరు ప్రతి ఒక్కరి హక్కు అని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా పొత్తుకూరుపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఏసీఎంఈ సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచం పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో ముస్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా



**గుత్తి - సూర్య వాస్తవం :**గుత్తి పట్టణం ప్రపంచం పర్యా వరణ దినోత్సవ కార్యక్రమం లో భాగంగా గుత్తి మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో స్థానిక ఎన్.టిర్. ఆర్ సర్కిల్ నుండి కర్నూల్ రోడ్డు కోళ్ల ఫారం వరకు చెట్లు నాటు కార్యక్రమం విస్తృతంగా జరిగినది.అనంతరం కర్నూల్ రోడ్డు నుండి ఎన్.టి.ఆర్ సర్కి ల్ వరకు ర్యాలీ జరిగినది.ఈ కార్యక్రమంలో మేనేజర్ రాం బాబు, ఏ.ఈ గోవిందప్ప,టి. ఎం.సి చంద్ర శేఖర్, అటవీశాఖ అధికారులు, సిబ్బంది,శాని టేషన్ సెక్రెటరీలు,మెప్మా ఆర్.పిలు, మున్సిపల్ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు, ఇంజనీరింగ్ సెక్షన్ వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

**- పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి టౌన్ వీధుల్లో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చప్పిడి మహేష్ నాయుడు, స్థానిక టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రమేష్ నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సైకిల్ తొక్కుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ప్రకృతి సంపదను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, కాలుష్య నియంత్రణలో భాగంగా సైకిళ్ల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అలాగే విద్య, సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ అంశాల్లో యువతను ముందుకు నడిపిస్తున్న నారా లోకేష్ ఆలోచనలు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశు భ్రమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ప్రకృతిని సంరక్షించడం వంటి చర్యలను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నేడు రాయచోటి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించనున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి - సూర్య వాస్తవం:** రాష్ట్ర రవాణా, యువజన ౘ క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేడు అనగా 06-06-2026 (శనివారం) రాయచోటి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

**మంత్రి పర్యటన షెడ్యూల్**

ఉదయం 08:00 గం.లకు స్వగ్రామం బోడిరెడ్డిగారి పల్లెలో ప్రజా దర్బార్ కార్యక్రమం, ఉదయం 09:30 గం.లకు రాయచోటి టౌన్, కొత్తపేట రోడ్డు నందు 54 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన =ఔడా సబ్ డివిజన్ కార్యాలయం, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 10:00 గం.లకు రాయచోటి టౌన్, కొత్తపేట నందలి రాయచోటి మండల ప్రజా పరిషత్తు కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మరియు కార్యాలయం మరమ్మత్తు పనులను ప్రారంభిస్తారు. ఉదయం 11:00 గం.లకు రాయచోటి టౌన్, ఎస్ ఎన్ కాలనీ నందలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 57 మంది లబ్ధిదారులకు 55,85,145 రూపాయల విలువైన జవీ=ఖీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ఉదయం 12:00 గంటలకు రాయచోటి టౌన్, ఎస్ ఎన్ కాలనీ నందలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ ఐ ఆర్) మీద టిడిపి ముఖ్య నాయకులు, యూనిట్ ఇన్చార్జిలు, కో- కన్వీనర్లు,క్లస్టర్ ఇన్చార్జిలు, క్లస్టర్ కో-కన్వీనర్లు, మండల పార్టీ అధ్యక్షులు,అనుబంధ పార్టీ అధ్యక్షులతో కలిసి ప్రత్యేక సమావేశంలో పాల్గొని దిశా నిర్దేశం చేస్తారు. అనంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కావున పై కార్యక్రమాలలో నియోజకవర్గంలోని టిడిపి ముఖ్య నాయకులు, సంబంధిత అధికారులు,క్లస్టర్, యూనిట్,బూత్ ఇన్చార్జులు, గ్రామ,మండల పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు, అలాగే ప్రింట్ ౘ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు పేర్కొన్నారు.

# "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమంలో ఉద్రిక్తత



**పామిడి - సూర్య వాస్తవం:** పామిడి పట్టణంలో నిర్వహించిన "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. కార్యక్రమానికి హాజరైన పామిడి వీరను వైసీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పదవులు అనుభవించి, అనంతరం పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న పామిడి వీర కార్యక్రమానికి రావడాన్ని కొందరు కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. వైఎస్సార్ విగ్రహం వద్దకు చేరుకున్న వెంటనే కార్యకర్తలు "గో బ్యాక్ వీర" అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు. పార్టీకి వెన్నుపోటు పొడిచిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కార్యకర్తలకు సర్దిచెప్పి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అయినప్పటికీ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ కార్యకర్తలు తమ డిమాండ్‌ను కొనసాగించారు. మొత్తానికి "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం రాజకీయ వేడిని మరింత పెంచగా, కార్యకర్తల నిరసనలతో పామిడిలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# హెయిర్ అండ్ బ్యూటీషియన్ పోటీలలో బెస్ట్ బ్యూటీషియన్ అవార్డు అందుకున్న రాధ



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం :** హైదరాబాద్ పట్టణంలోని మౌర్య ఫంక్షన్ హాల్లో సినీనటి ముమైత్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన మెగా బ్యూటీ ఫెస్టివల్ కార్యక్రమంలో సౌత్ ఇండియా వ్యాప్తంగా మహిళలు హెయిర్ అండ్ బ్యూటీషియన్ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో గెలిచిన అతి తక్కువ మంది విజేతలలో మొదటి విజేతగా నిలిచిన ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన హర్షిత బ్యూటీ పార్లర్ ప్రొప్రైటర్ అండ్ బ్యూటిషియన్ రాధకు కార్యక్రమ ముఖ్య అతిథులు అయిన సినీనటి పాయల్ రాజ్ పుత్, గాయకుడు రోల్ రిడా, నటి నందిని,మాలతి శెట్టి చేతుల మీదుగా అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా హర్షిత బ్యూటీ పార్లర్ ప్రొప్రైటర్ అండ్ బ్యూటీషియన్ రాధ మాట్లాడుతూ బ్యూటిషియన్ పోటీలో విజేతగా నిలిచి,అవార్డు తీసుకోవడం నాకు చాలా ఆనందంగా ఉందని, భవిష్యత్తులో హర్షిత బ్యూటీ పార్లర్ ద్వారా మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించే విధంగా ఈ బ్యూటిషన్ కోర్స్ నేర్పించి, సమాజంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నా వంతు సహకారం నేను చేస్తానని తెలిపారు.

# కాలుష్య నియంత్రణకు ప్రతి పౌరుడు మొక్కలు నాటాలి...

- గతంలో 7:50 లక్షలు మొక్కలు నాటాం...
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపును దేశవ్యాప్తంగా విస్తృతం చేస్తాం..
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
- ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం - సూర్య వాస్తవం:** పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మొక్కల పెంపకం, కాలుష్య నియంత్రణను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలో శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు దశాబ్దాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కాలుష్య సమస్య ప్రపంచ దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తోందన్నారు. పర్యావరణంపై అవగాహన పెంపొందించడం, పరిశుభ్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం, నాణ్యమైన జీవనానికి అవసరమైన అలవాట్లను పెంపొందించడం ప్రతి ఒక్కరు కర్తవ్యంగా స్వీకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ సంరక్షణకు కట్టుబడి ఉండే ప్రతిజ్ఞ చేయాలని కోరారు. మొక్కలు నాటడం ఎంత అవసరమో, వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి వ్యక్తి తన ఇంటితో పాటు పరిసరాలు, గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే కాలుష్యాన్ని సమర్థవంతంగా తగ్గించగలమన్నారు. ప్రస్తుతం తాగే నీరు, తినే ఆహారం, పీల్చే గాలి కూడా కాలుష్య ప్రభావానికి గురవుతున్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణపై అందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి వ్యక్తి కనీసం 10 నుంచి 20 మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ "తల్లి పేరుతో ఒక మొక్క" అనే నినాదంతో దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం విస్తృత కార్యాచరణ చేపడుతోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలన్నారు. 2014-19 కాలంలో "రాయదుర్గం హరిత స్వర్గం" కార్యక్రమం కింద రాయదుర్గం నియోజకవర్గంలో సుమారు 7.50 లక్షల మొక్కలు నాటిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ఏడాది కూడా రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో భారీ స్థాయిలో మొక్కల పెంపక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు నుంచి జూలై నెలాఖరు వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పెద్ద ఎత్తున మొక్కలు నాటే ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, క్లస్టరు ఇంఛార్జీలు పోరాళ్ల పురుషోత్తము, ఇనాయత్, మాజీ కౌన్సిలర్లు కడ్డిపూడి మహబూబ్ బాషా, బండి భారతి,పైతోట రామంజి, వేణు, కరెన్న, కొండాపురం శ్రీనివాసులు, పూజరి శివ ,కెడిమి తిప్పేస్వమి,ఎల్లప్ప, మల్లికార్జున, కావలి రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌సిపి నేతలపై పట్టణ సిఐకి ఫిర్యాదు



**కదిరి - సూర్య వాస్తవం**

శ్రీమత్ లక్ష్మీనరసింహస్వామి ఆలయం అధికారుల, సిబ్బందిపై కదిరి రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్మెయిలింగ్ కు పాల్పడుతున్నాడంటూ శుక్రవారం పట్టణ సిఐ నారాయణరెడ్డి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఆలయ సిబ్బంది లో ఒకరైన గూని వాండ్ల ఆంజనేయులును, ఉన్నత అధికారులను సైతం బెదిరింపులకు గురిచేస్తున్నారు అంటూ తెలిపారు, ఈ సందర్భంగా ఆంజనేయులు పట్టణ సీఐ కి వివరిస్తూ గతంలో శానిటరీ స్వీపర్ గా పనిచేస్తున్న డి, దొడ్డప్ప కొన్ని అనారోగ్య కారణాలవల్ల మరణించగా , స్థానంలో ఎం, అనసూయ అనే వివాహితురాలు తన భర్త అంటూ ఆయన స్థానంలో ఉద్యోగం ఇప్పించాలంటూ ఆలయ ఈవో కు సిబ్బందికి సమాచారం అందజేసిందని తెలిపారు, అందులో భాగంగా ఆమెకు ఆలయ అధికారి కొద్ది నెలలు తాత్కాలిక ఉద్యోగం కల్పిస్తూ ఆమె కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు, కాగా ఆమె తొందరగా పర్మినెంట్ ఉద్యోగం కావాలని అధికారులను సిబ్బందిని బెదిరించడం జరిగిందని అనంతరం బెదిరింపు పాల్పడుతూ సదరు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ గా చలామణి అవుతున్న దేవర అరుణ్, అతడి తండ్రి దేవర నాగన్న లు ఆలయ సిబ్బంది రెండు లక్షల రూపాయలు లంచం అడుగుతున్నట్టుగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని సీఐ ముందు వాపోయారు, నిత్యం ఉద్యోగ వ్యవహారాలలో భాగంగా బయట వ్యక్తుల బెదిరింపులు కు ఊతమిస్తూ ఆర్ సి పి నాయకులు నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు, ఈ విషయంపై మరణించిన దొడ్డప్ప కుటుంబ సభ్యులకు విచారించగా వారు తెలిపిన వివరాల మేరకు మృతుడు దొడ్డప్పకు ఇంతవరకు పెళ్లి కాలేదని కొద్ది సంవత్సరాలకు క్రితం అనసూయ తో వివాహేతర సంబంధం మాత్రమే ఉందని తెలిపారు, అయితే అనసూయకు ఇదివరకే పెళ్లి అయిందని మృతుడి మరణాంతరం ఆమెకు ఎనిమిది నెలలు అమ్మాయి ఉందని తెలిపారు మృతుడు చనిపోక ముందు ఆయనకు పక్షవాతం సంభవించిందని గత రెండు సంవత్సరాలు వరకు మంచానపడ్డారని తెలిపారు, ఆమెకు సంతానం ఎలా కలుగుతుందని వారి కుటుంబ సభ్యులు ప్రశ్నించారు ఈ విషయం పై పోలీసులు విచారించాలని కుటుంబ సభ్యులు తెలిపారు



# ఏఐ యాప్ ద్వారా పిల్లల స్క్రీనింగ్‌పై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

## - సీడీపీఓ శాంతమ్మ

**చెన్నూరు - సూర్య వాస్తవం :** సున్నా నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల అభివృద్ధిని సమగ్రంగా అంచనా వేసేందుకు ఏఐ ఆధారిత నవచేతన యాప్ ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీఓ శాంతమ్మ తెలిపారు. శుక్రవారం చెన్నూరులో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, నవచేతన యాప్‌లో సున్నా నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తొమ్మిది వయో విభాగాలుగా వర్గీకరించడం జరిగిందన్నారు. ప్రతి వయో దశలో పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధి వయస్సుకు అనుగుణంగా జరుగుతోందా లేదా అనే అంశాలను అంగన్‌వాడీ కార్యకర్తలు స్క్రీనింగ్ ద్వారా గుర్తిస్తారని వివరించారు. గర్భం దాల్చిన దశ నుంచి పిల్లలు ఆరు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన మార్గదర్శకాలు గతంలో ఎంసీపీ కార్డులో అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం వాటినే డిజిటల్ రూపంలో నవచేతన యాప్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తొలి 1000 రోజులు అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కాలంలో సరైన పోషకాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు లభిస్తే పిల్లల ఎదుగుదల మెరుగ్గా ఉంటుందని చెప్పారు. పుట్టిన సమయంలో పిల్లల మెదడు అభివృద్ధి 25 శాతం మాత్రమే ఉంటుందని, మూడు సంవత్సరాల వయస్సు నాటికి 80 శాతం, ఆరు సంవత్సరాల వయస్సుకు 90 శాతం వరకు మెదడు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మిగిలిన అభివృద్ధి పిల్లలు పెరిగే పరిసరాలు, కుటుంబ వాతావరణంపై ఆధారపడి ఉంటుందన్నారు. "పిల్లలే సంపద" అనే నినాదంతో ప్రతి కుటుంబం పిల్లలతో ప్రేమగా మాట్లాడటం, వారితో సమయం గడపడం, ఆడుకోవడం ద్వారా వారి మానసిక వికాసం మెరుగుపడుతుందని వివరించారు. తొలి 1000 రోజులలో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సానుకూల స్పందన వల్ల పిల్లలు వేలాది పదాలను నేర్చుకుని భవిష్యత్తులో సానుకూల ఆలోచనలతో ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వై. గురమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ సుబ్బరామయ్య, లక్ష్మీదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుదీర్ఘ కాలం తరవాత వైష్ణవ్ తేజ్ మూవీకి ఓకే



'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.

## జననాగన్ మూవీ రిలీజ్ వ్యవహారం

# థియేట్రికల్ ఒప్పందాలు రద్దు చేసుకున్నట్లు వార్తలు

ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉన్న చిత్రం 'జననాయగన్'. తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర కథానాయకుడు విజయ్ చివరి సినిమాగా రూపొందిన 'జననాయగన్' సెన్సార్ కారణంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త చర్చనీయాంశంగా మారింది.

ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్, నాన్-థియేట్రికల్ డీల్స్ విషయంలో విజయ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. జనవరి 9నే 'జననాయగన్' థియేటర్లలోకి రావాల్సిఉంది. అయితే, సెన్సార్ పరమైన కొన్ని ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు రిలీజ్ డేట్‌పై ఎలాంటి స్పష్టత రాలేదు. ఇప్పటికే ఈ సినిమా నాన్-థియేట్రికల్ ఒప్పందాలు రద్దయినట్లు తెలుస్తోంది.

దీనితోపాటు ఇప్పటివరకు జరిగిన అన్ని థియేట్రికల్ అగ్రిమెంట్లను కూడా రద్దు చేసి, డిస్ట్రిబ్యూటర్లకు అడ్వాన్స్ డబ్బులను తిరిగి ఇచ్చేయాలని విజయ్ నిర్మాతలకు సూచించినట్లు సమాచారం. దీంతో నిర్మాణసంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ మీటింగ్ ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. సినిమా విడుదల తేదీ ఖరారైన తర్వాత సొంతంగా రిలీజ్ చేసుకోవాలని విజయ్ సలహా ఇచ్చారట.
హెచ్.వినోద్ దర్శకత్వంలో సామాజిక కథాంశంతో రూపొందిన చిత్రం 'జన నాయగన్'.

ఈ పొలిటికల్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఇందులో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించారు. మమితా బైజూ, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం తెలుగు హిట్ సినిమా 'భగవంత్ కేసరి' ఆధారంగా రూపొందినట్లు గతంలో వార్తలు వచ్చాయి.





## టీ20 కెప్టెన్సీ రేసులో శ్రేయస్ అయ్యర్..

# త్వరలో అధికారిక ప్రకటన?

**న్యూఢిల్లీ:** భారత టీ20 జట్టు కెప్టెన్సీపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ స్థానంలో స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను టీ20 జట్టు సారథిగా నియమించే దిశగా బీసీసీఐ కసరత్తు పూర్తి చేసినట్లు సమాచారం.త్వరలో జరగనున్న ఐర్లాండ్, ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌లకు భారత జట్టుకు శ్రేయస్ అయ్యర్ నాయకత్వం వహించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగినట్లు జాతీయ మీడియా పేర్కొంది.

అదేవిధంగా, తెలుగు క్రికెటర్ తిలక్ వర్మను టీ20 జట్టు వైస్ కెప్టెన్‌గా నియమించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఈ ప్రతిపాదనకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ మరియు ఇతర సభ్యులు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. మరోవైపు, భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కెప్టెన్సీ కోసం సంజు శాంసన్ పేరును సూచించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, సెలక్షన్ కమిటీ శ్రేయస్ అయ్యర్ వైపే మొగ్గు చూపినట్లు వార్తలు వస్తున్నాయి.

ఇక ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ 2026 టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్నప్పటికీ, వ్యక్తిగతంగా అతని బ్యాటింగ్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఐపీఎల్ 2026 సీజన్‌లో కూడా అతని ప్రదర్శన సాధారణంగానే ఉండటంతో టీ20 జట్టులో అతని స్థానం గురించి చర్చ జరుగుతోంది. అయితే కెప్టెన్సీపై బీసీసీఐ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. సెలక్షన్ కమిటీ సమావేశం అనంతరం పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.






# కోహ్లీ స్థానంలో గైక్వాడ్

## ఆఫ్ఘనిస్తాన్‌తో వన్డే సిరీస్‌కు రోహిత్, హార్దిక్ కూడా..

ముంబయి: ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగే వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లీ దూరమయ్యాడు. ఐపిఎల్ ఫైనల్లో గుజరాత్ టైటన్స్ పై మ్యాచ్ సందర్భంగా తొడ కండరాల నొప్పికి గురైన కోహ్లీ.. ఇంకా కోలుకోలేదు. దీంతో ఆఫ్ఘన్ తో వన్డే సిరీస్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు.

ఈ విషయాన్ని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. 37 ఏళ్ల కోహ్లీ.. 2026 ఐపీఎల్‌లో 675 పరుగులతో రాణించి ఆర్సీబీ వరుసగా రెండోసారి టైటిల్ కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసందే.

ఆ సీజన్‌లో కోహ్లీ ఒక సెంచరీ, అయిదు అర్ధ సెంచరీలు కొట్టాడు. ఐపిఎల్ మ్యాచ్ అనంతరం కోహ్లీని పరీక్షించిన డాక్టర్లు కనీసం రెండు వారాల విశ్రాంతి అవసరమని సూచించారు. దీంతో అతడు జూన్ 20 నాటికి ఫిట్ నెస్ సాధించే అవకాశముంది.

ఇక టెస్టు, టి20 క్రికెట్ లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీతోపాటు రోహిత్ శర్మ కేవలం వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్నారు. ఇక జూన్ 13 నుంచి ఆఫ్ఘనిస్తాన్‌తో మూడు వన్డేల సిరీస్ జరగనుంది. 13న ధర్మశాల వేదికగా తొలి వన్డే, లక్నోలో 17న రెండో వన్డే, చెన్నైలో 20న మూడో వన్డే జరగనున్నాయి.

మరోవైపు రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా కూడా వన్డే సిరీస్ కు దూరం కానున్నారు. వారిద్దరి ఫిట్ నెస్ పై బిసిసిఐ నుంచి ఎలాంటి సమాచారం రాకున్నా.. వీరిద్దరూ ఐపిఎల్ లో గాయపడి టోర్నీ మధ్యలోనే వైదొలిగిన సంగతి తెలిసిందే.

## పద్మావతమ్మను పరామర్శించిన తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం:** వేంపల్లె కాపు వీధికి చెందిన పద్మావతమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కడపలో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పద్మావతమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, వెంకటేశు, బద్రీనాథ్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు తులసి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## తహాశీల్దారు కార్తీక్‌ను సన్మానించిన టిడిపి నాయకులు



**బ్రహ్మంగారి మఠం – సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలానికి నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన కార్తీక్ ను మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ,ఎస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుత తహసిల్దార్ కార్తీక్ గతంలో బ్రహ్మంగారిమఠం తాసిల్దార్ కార్యాలయంలోనే ఇన్చార్జి తహసీల్దారుగా పనిచేస్తుండగానే ప్రభుత్వం ఇదే కార్యాలయం నందు పర్మినెంట్ తాసిల్దారుగా బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా నాయకులు ఆయన కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్ నరసింహారెడ్డి,ఆదిబోయి గురయ్య, జి వెంకటరామిరెడ్డి (చిన్న) మల్లె బాలకృష్ణ,రెడ్ల దిన్నె సురేంద్ర పాల్గొన్నారు

## ఘనంగా ఆర్.హరినాథ్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన గుత్తి మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్**



**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి మండలం టీడీపీ నాయకులు కలిసి ఈ రోజు టీడీపీ సీనియర్ నేత ఆర్. హరినాథ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా గుత్తి మండలం కేంద్రంలో హరి నాథ్ గౌడ్ అభిమానులు మరియు పలువురు టీడీపీ నేతలు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేయించడం జరిగింది. ముందుగా పూల మాల వేసి కేకు ఒక్కరి ఒక్కరు తీ పించుకొన్నారు.అలాగే వంద పుట్టి నరోజులు జరుపుకోవాలని దేవుని ప్రారిస్తునాం.ఈ వేడుకల్లో గుత్తి మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివా స్ యాదవ్,గుత్తి మాజీ ఎంపీపీ వీర భద్రయ్య,గుత్తి మాజీ పట్టణ కన్వీ నర్ రవిశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ ప్రసాద్,మాజీ క్లస్టర్ ఇంచార్జి నెట్టి కం టయ్య,పెద్దొడ్డి రాముగౌడ్, మురళి గౌడ్, తొండపాడు వెంకటేష్ యాదవ్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా అరుణ బాధ్యతల స్వీకారం!



**ఉరవకొండ – సూర్య వాస్తవం :**ఉరవకొండ మండల నూతన తహసీల్దార్‌గా అరుణ గ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ?అనంతపురం రూరల్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా సేవలందించిన ఆమె, పదోన్నతి పై ఉరవకొండకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు, శుభాకాంక్షలు తెలిపారు. పారదర్శక సేవలే లక్ష్యం: బాధ్యతల స్వీకారం అనంతరం తహశీల్దార్ అరుణ మాట్లాడుతూ... ప్రజలకు రెవెన్యూ సేవలను అత్యంత పారదర్శకంగా అందిస్తామని, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం

## - చెట్లు లేకపోతే మానవజాతి మనుగడే లేదు: డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** చెట్లు లేకపోతే మానవజాతి మనుగడే లేదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శు క్రవారం కాంగ్రెస్ నాయకులు వేంపల్లెలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్థానిక నారాయణ విద్యాసంస్థల ఆవరణలో విద్యార్థులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవులు, వారి చుట్టూ ఉండే పరిసరాల సమాహారాన్నే పర్యావరణం అంటారని తెలిపారు. ఇందులో మనుషులు, మొక్కలు, చెట్లు, జంతువులు, పక్షులు, సూక్ష్మజీవులు, గాలి, నీరు, భూమి, సూర్యరశ్మి వంటి అంశాలన్నీ భాగమని వివరించారు. పర్యా వరణాన్ని పరిరక్షించుకుంటేనే మానవుడు ఆరోగ్యవంతమైన జీవితం గడపగలడని పేర్కొన్నారు. మొక్కలు కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి మానవులకు అవసరమైన ఆక్సిజన్‌ను అందిస్తాయని తెలిపారు. చెట్లు ఆహారం, ఔషధ మూలికలు, పండ్లు, పూలు అందించడంతో పాటు పశుపక్ష్యాదులకు ఆశ్రయంగా నిలుస్తాయని చెప్పారు.మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో వాటిని సంరక్షించడం అంతకంటే ముఖ్యమని, చెట్లను నరకడం నేరపూరిత చర్య అని అన్నారు. పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు రామ్మోహన్, గంగిరెడ్డి, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, చాగలేటి వెంకటేశు, ఉత్తన్న, బద్రీనాథ్, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అంటూ నిరసన తెలిపిన వైఎస్సార్సీపీ



**బెళుగుప్ప – సూర్య వాస్తవం:** వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి సి పి వీరన్న ఆధ్వర్యంలో బెళుగుప్ప మండలంలోని వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం దగ్గర చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ చంద్రబాబు, బీజేపీ, జనసేనతో కూటమి కట్టి ఆచరణ కానీ హామీలు ఇచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచాడు. ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాల అయిన ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.వైస్సార్సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి అవినీతి లేకుండా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశాడు. మిమ్మల్ని గెలిపించినందుకు ఇప్పుడు ప్రజలు నరకయాతన పడుతున్నారు. అని వీరన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై విమర్శలు గుప్పించాడు. ఈనెల 12 తారీఖున ఉరవకొండలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. అనంతరం ఒక వికలాంగుడు మాట్లాడుతూ ఎంత తొందరగా ఎన్నికలు వస్తాయని నేను వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న సందర్భం ఇది ఎందుకంటే మీరు చేస్తున్న దాడులు అత్యాచారాలు భూకబ్జాలు రైతులను బెదిరించడం ఎరువులు లేక ఈరోజు రైతులు దయనీయమైన పరిస్థితి ఎదుర్కొంటున్నారు దీనికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఏ ముఖ్యమంత్రి ఇలా చేయలేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను కొంతమంది వికలాంగులకు, వితంతువులకు, పింఛన్ తీసేసి ఇబ్బంది పెడుతుంది. ఈ ప్రభుత్వం తొందరగా పోవాలని వైస్సార్సీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి త్రిలోక్ నాథ్ రెడ్డి, మండల కన్వీనర్ తిమ్మారెడ్డి మచ్చన్న రుద్రానంద్ యాదవ్ బోయ నాగరాజు అశోక్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పర్యావరణాన్ని రక్షిస్తూ పీర్ల పండుగ జరుపుకుందాం

**- అగ్నిగుండం కోసం పచ్చని చెట్లను నరకొద్దని విజ్ఞప్తి**



**బెళుగుప్ప – సూర్య వాస్తవం :** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను మండలంలోని ప్రజలంతా సంప్రదాయబద్ధంగా, సంతోషంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని మండల బీజేపీ, జనసేన పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. జూన్ 26న నిర్వహించబోయే పీర్ల పండుగ ఏర్పాట్లలో భాగంగా, పర్యావరణానికి హాని కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల అధికారులైన తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఏఎస్సై రామదాసులకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పీర్ల పండుగను హిందువులు, ముస్లింలు ఎంతో ఐక్యతతో జరుపుకుంటారని, అయితే సాంప్రదాయం ప్రకారం నిర్వహించే అగ్నిగుండం కోసం పచ్చని చెట్లను నరకడం సరికాదన్నారు. పచ్చని చెట్లను నరకడం వల్ల పచ్చదనం క్షీణించి, భూగర్భ జలాలు అడుగంటుతాయని.. దీనివల్ల సకాలంలో వర్షాలు పడక రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## మిన్నంటిన నిరసనలు

**- చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు!**

**విడపనకల్ – సూర్య వాస్తవం:** చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్ మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వంపై వై. విశ్వేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసాడు.హామీల అమలులో విఫలం ఎన్నికల సమయంలో 'సూపర్ సిక్స్' పథకాల పేరుతో ప్రజలకు రంగుల కబుర్లు చెప్పి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను తుంగలో తొక్కారని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజలను నమ్మించి మోసం చేసినందుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను నాయకులు బహిరంగంగా దహనం చేశారు.ప్రజలే బుద్ధి చెబుతారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ఈ కూటమి ప్రభుత్వాన్ని రాజకీయంగా గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు.

**పెద్ద ఎత్తున తరలివచ్చిన శ్రేణులు**

ఈ నిరసన కార్యక్రమంలో విడపనకల్ మండల పరిధిలోని వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )

# వెన్నుపోటుకు రెండేళ్లు' పూర్తి

- పామిడిలో వైసీపీ భారీ ర్యాలీతో నిరసన
- ఆశలు చూపించి.. ఆవేదన మిగిల్చిన కూటమి ప్రభుత్వం పాలన
- ప్రజలను మోసం చేసిన ప్రభుత్వమంటూ నైరుతి రెడ్డి, చెన్నకేశవరెడ్డి ధ్వజం



**పామిడి -సూర్య వాస్తవం**

గుంతకల్ నియోజకవర్గం పామిడి పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు భారీ ర్యాలీతో బయలుదేరిన వైసీపీ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రాన్ని నిరాశలోకి నెట్టిందని జిల్లా అధ్యక్షురాలు నైరుతి రెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ ఆశలు చూపించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చివరకు ప్రజలకు ఆవేదన మాత్రమే మిగిల్చిందని వారు ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, సరస్వతి విద్యా మందిరం నుండి భారీ ర్యాలీతో బీసీ రోడ్డు గుండా వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీలు నెరవేర్చకుండా మహానాడు వేదికగా 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' అంటూ ప్రకటించుకోవడం ప్రజలను మరింతగా అవమాన పరచడమేనని విమర్శించారు.ప్రభుత్వం ఇప్పటికే మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టినా ప్రధాన హామీల అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేకపోయిందన్నారు. ఒక గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి, తరువాత మూడు సిలిండర్లకు సంబంధించిన నగదును ఒకేసారి జమ చేస్తామని మాట మార్చారని, ఇలా ప్రజలను మభ్యపెట్టడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఆరు నెలలకు ఒకసారి కొత్త పింఛన్లు మంజూరు చేస్తూ పేదలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం మాత్రం కొత్త పింఛన్లు మంజూరు చేయకపోగా, ఇప్పటికే పొందుతున్న పింఛన్లను సైతం తొలగిస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం అయినా కనీసం కొంత మేర ఎన్నికల హామీలను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఒక్క శాతం హామీని కూడా నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు తమ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వ్యవసాయ రంగంలో యూరియా కొరత కారణంగా రైతులు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. మెగా డీఎస్సీ పేరుతో వరుసగా జీవోలు విడుదల చేస్తూ నిరుద్యోగులను అయోమయంలోకి నెట్టారని ఆరోపించారు. ఒక జీవోలో జరిగిన తప్పులను సరిచేయడానికి మరో జీవో తీసుకురావడం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాయని గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండటంతో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగు చేసుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఇప్పుడు ప్రజలకు ఉపయోగం లేకుండా పోయాయని, అవి కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ప్రజలు గ్రహించారని అన్నారు. ప్రజలకు జరిగిన అన్యాయాన్ని తెలియజేయడానికే "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు నైరుతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రాయచోటి నూతన తహశీల్దార్ గా జానపాటి యామిని



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా రాయచోటి నూతన తహసిల్దార్ గా జానపాటి యామిని బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాయచోటి లో రెవెన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఆమె తో పాటు డి టీ వంశీకుమార్ రెడ్డి సిబ్బంది ఉన్నారు.

# మడూరు శివార్లలో పేకాట స్థావరంపై దాడి

- నలుగురు అరెస్ట్- అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్ఐ ఘన మద్దిలేటి హెచ్చరిక



**తొండూరు క్రైమ్ - సూర్య వాస్తవం:** విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం తొండూరు మండల పరిధిలోని మడూరు గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న నలుగురు జూదగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి రూ.4,800 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్సై ఘన మద్దిలేటి తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట,కోడిపందాలు,మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు 9121100617 సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# పచ్చదనం కాపాడుకోకపోతే..ప్రాణాంతకమే

- అనంతపురం సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత



**అనంతపురం-సూర్య వాస్తవం:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు ఉన్న చెట్లను సంరక్షించాలని అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జుల హేమలత కోరారు. లేకపోతే ప్రాణాంతకమేనని హెచ్చరించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అనంతపురంలోని ప్రభుత్వాస్పత్రి ఆవరణలో అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమంలో మొక్కలు నాటి, నీళ్లు పోశారు. మిల్క్ బ్యాంక్ నోడల్ ఆఫీసర్, పీడియాట్రిక్ డాక్టర్ హరిణి, సీనియర్ ల్యాబ్ అసిస్టెంట్లు జ్యోతి, కామేశ్, కౌన్సిలర్ రాధ, ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసే విద్యార్థులు పాల్గొన్నారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత తన సందేశాన్ని చ్చారు. ప్రకృతి తల్లిలాంటిదని, ప్రకృతికే కాకుండా ప్రాణకోటికీ చెట్లే ప్రాణాధారమని తెలిపారు. ప్రస్తుతం మొక్కలు పెంచేవారు తక్కువైపోయారని, ఉన్న చెట్లు నరికే వారి సంఖ్య పెరిగిపోతోందని పేర్కొన్నారు. దీంతో స్వచ్ఛమైన గాలి అందడం గగనమైపోతోందని వెల్లడించారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే మానవాళి పాలిట ప్రాణాంతకం కానుందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరంగా గతంలో జరిగిన నష్టాలను పూరించే దిశగా ఈ తరం యువత సమాజాన్ని పునర్నిర్మించాలని హేమలత పిలుపునిచ్చారు. వాతావరణ సమతుల్యతలో ప్రతి జీవికి ఒక్కో పాత్ర ఉందన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటు లో ఉన్న ఆధునిక సాంకేతికత ను సద్వినియోగం చేసుకుంటూ.. డ్రోన్ ద్వారా వ్యవసాయ, సామాజిక అటవీ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని యాభై శాతం పచ్చదనంతో నింపాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు.. జూన్ 5 పర్యావరణ దినోత్సవం రోజు నుండి వచ్చే కార్తీక మాసం వరకు వర్షాలు విరివిగా కురిసే సీజన్ కావడంతో ప్రతి ఉంట, ప్రతి ఊరిలో ఖాళీ జాగాల్లో విరివిగా మొక్కలు నాటాలని పీడియాట్రిక్ డాక్టర్ హరిణి పిలుపునిచ్చారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ.. తమ చుట్టూ వున్న పరిసరాలను పచ్చదనంతో నింపాలని ఆమె కోరారు.

# తహశీల్దార్‌గా జల్లా శివశంకర్ రెడ్డి నియామకం



**వేంపల్లె - సూర్య వాస్తవం:** వేంపల్లె తహసీల్దార్‌గా జల్లా శివశంకర్ రెడ్డి నియమితులయ్యారు. ఆయన స్వగ్రామం వేముల మండలం గుండ్లపల్లి. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా పరిపాలనలో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.జల్లా శివశంకర్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం వేంపల్లె తహసీల్దార్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# పోలీస్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటు

**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న పోలీస్ క్వార్టర్స్ ఖా ళీ స్థలంలో నూతన పెట్రోల్ బంక్ ఏ ర్పాటు చేయనున్నట్లు సీఐ రామా రావు తెలిపారు.ఈ మేరకు శుక్రవా రం నాడు ఈ నెల 8న భూమి పూజ చేయనున్న స్థలంలో పిచ్చి మొక్కు లను తొలగిస్తున్నామన్నారు.సీఐ మాట్లాడుతూ ఈ నెల 8న పోలీసు ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయను న్న నూతన పెట్రోల్ బంక్ శంకుస్థాప నకు జిల్లా ఎస్పీ జగదీష్ హాజరవు తారని సిఐ రామారావు తెలిపారు.



# మహిళలకు ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహన

**చెన్నూరు- సూర్య వాస్తవం :** మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తమ పొదుపులు, రుణాలు, వడ్డీ చెల్లింపులు తదితర ఆర్థిక లావాదేవీల వివరాలను సులభంగా తెలుసుకునేందుకు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన సూపర్ నారి యాప్ ఎంతో ఉపయోగకరమని ఏపీఎం వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో డ్వాక్రా సంఘాల మహిళలకు సూపర్ నారి యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ఈఏపీఎంలు, వెలుగు సిబ్బంది మహిళలకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఏపీఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మహిళలు బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే తమ మొబైల్ ఫోన్‌లోని సూపర్ నారి యాప్ ద్వారా సంఘ పొదుపులు, రుణాల వివరాలు, చెల్లించాల్సిన వడ్డీ, ఇప్పటికే చెల్లించిన మొత్తాలు, రుణ నిల్వలు, నెలవారీ లావాదేవీల సమాచారం వంటి పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రతి సభ్యురాలు తన ఖాతాకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించుకునే అవకాశం ఈ యాప్ ద్వారా కలుగుతుందన్నారు. "మన డబ్బులు -- మన లెక్కలు" అనే నినాదంతో నిర్వహించిన అవగాహన ర్యాలీల ద్వారా మహిళలకు డిజిటల్ సేవల ప్రాముఖ్యతను వివరించారు. సూపర్ నారి యాప్ వినియోగంతో ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పెరగడంతో పాటు మహిళలు తమ ఆర్థిక లావాదేవీలపై పూర్తి అవగాహనతో స్వయంగా ఖాతాల నిర్వహణలో భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు.




మహిళల ఆర్థిక సాధికారత, డిజిటల్ సేవల వినియోగం పెంపొందించడంలో సూపర్ నారి యాప్ కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, సీసీలు, గ్రామ సంఘాల ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.